# ఆర్గానిక్ ఫార్మింగ్ ఆకు కూరల విక్రయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బిఎస్‌సి వృక్ష శాస్త్ర విద్యార్థులు సాగు చేసిన ఆర్గానిక్ ఫార్మింగ్ ఆకు కూరలు, కూరగాయాలను విక్రయాలు చేశారు. బిఎస్‌సి వృక్ష శాస్త్రం విద్యార్థులు ఆర్గానిక్ ఫార్మింగ్‌లో భాగంగా అవగాహన మరియు శిక్షణ ఇవ్వడం కొరకు కళాశాలలో 200 గజాల విస్తీర్ణంలో సహజ సిద్ధంగా ఎటువంటి రసాయనాలు, ఎరువులు ఉపయోగించకుండా వివిధ ఆకుకూరలు, కూరగాయలు పండించుచున్నారు. శుక్రవారం ఆ ఆకు కూరలు, కూరగాయలను సిబ్బందికి విక్రయించారు. తద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రిన్సిపల్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత ఆదాయాన్ని పూర్ అండ్ ఫండ్‌లో జమ చేసి పేద విద్యార్థుల కొరకు ఉపయోగించుదామని తెలిపారు.



విద్యార్థులు పండించిన ఆకు కూరలను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్

ఈనాడు
epaper.eenadu.net

# చదువుల తోటలో చిగురించె సంతోషం



దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బీఎస్సీ ఉద్యాన కోర్సు(హార్టికల్చర్) విద్యార్థులు ఆర్గానింగ్ ఫార్మింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. దీనిలో భాగంగా కళాశాలలోని 200 గజాల స్థలంలో ఎటువంటి రసాయనాలు, ఎరువులు వినియోగించకుండా సహజసిద్ధంగా ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. ఇలా పండించిన వాటిని శుక్రవారం కళాశాల సిబ్బందికి విక్రయించారు. ప్రిన్సిపల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ కూరగాయల పెంపకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద విద్యార్థుల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

Date : 09/12/2023 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 03